ప్రజాశక్తి





మంగళవారం 21 మార్చి 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

ధర్నాలతో దద్దరిల్లిన బెజవాడ



జిఒ 1కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో విద్యార్థి, యువజన సంఘాల నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

❀వేలాది మంది అరెస్టు ❀ఆందోళకారులతో పోలీసుస్టేషన్లు కిటకిట
❀రోడ్డెక్కిన అంగన్వాడీలు❀జిఒ1పై పార్టీల నిరసన గళం❀కాటికాపరుల నిరసన
❀మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా❀బైఠాయించిన న్యాయవాదులు



ఏలూరు రోడ్డుపై అంగన్వాడీలు, సుబ్బరావమ్మ, బాబూరావు అరెస్టులు





ప్రజాశక్తి - విజయవాడ : ధర్నాలతో విజయవాడ నగరం దద్దరిల్లింది. వివిధ రాజకీయపక్షాలు, ప్రజా, కార్మిక సంఘాలు వేర్వేరుగా సోమవారం నిర్వహించిన నిరసనలతో అట్టుడికింది. అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, జిఒ 1కు వ్యతిరేకంగా వివిధ పార్టీలు, ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల శ్రేణుల నిరసనలు, న్యాయవాదులు, కాటి కాపరుల ఆందోళనలతో మారుమోగింది. నిరసనకారులతో నగరంతోపాటు చుట్టుపక్కల పోలీస్టేషన్లు నిండిపోయాయి. పోలీస్టేషన్లు కిటకిటలాడాయి. పోలీసుస్టేషన్లలో ఖాళీలేకపోవడంతో కళ్యాణ మండలాల్లో ఆందోళనకారులను పోలీసులు నిర్బంధించాల్సి వచ్చింది. దీంతో పోలీసులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఆందోళనకారులను ఉదయం అరెస్ట్ చేసిన పోలీసులు సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన అరెస్ట్ సమయంలో అటు ఆందోళనకారులకు, ఇటు పోలీసుల మధ్య పెనుగులాటలు, తోపులాటలు వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో నగరంలో తీవ్ర ఉద్రికత్త ఏర్పడింది. ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయా రాజకీయపక్షాలు, సంఘాల నేతలు చేసిన డిమాండ్లతో నగరం హోరెత్తింది. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను హరించి వేసేరీతిలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1ను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్, ఇతర రాజకీయపక్షాలు, పలు ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వందలాది మంది తరలిచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా నేతలు, కార్యకర్తలు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు తరలి వచ్చి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. ర్యాలీగా అసెంబ్లీకి బయలు దేరిన నేతలను, శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేసి, కృష్ణలంక పోలీస్టేషన్‌కు తరలించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల నేతలు జి రామన్న, కె ప్రసన్న కుమార్, ఎస్ అనిల్‌కుమార్, ఎన్.నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, అలాగే టిఎన్‌టియుసి నేతలు గొట్టిముక్కల రఘురామరాజు, పి.ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు తదితరనేతలతో పాటు మొత్తం 58 మందిని పోలీసులు అరెస్టు చేశారు. సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేసినట్లు స్టేషన్ సిఐ దుర్గారావు తెలిపారు. అలాగే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని 'చలో విజయవాడ'కు పెద్దఎత్తున తరలి వచ్చిన అంగన్‌వాడీలను పోలీసులు దొరికిన వారిని దొరికినట్లు విశక్షణా రహితంగా అరెస్టు చేశారు. పోలీసులు మొత్తం 2,630 మంది అంగన్వాడీలను అరెస్టు చేసి వివిధ పోలీస్టేషన్లకు తరలించినట్లు గవర్నర్‌పేట సిఐ డి.సురేష్ తెలిపారు. అరెస్టల సందర్భంలో పోలీసులు, అంగన్వాడీల మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. బస్టాండ్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, లెనిన్ సెంటర్, అలంకార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో దొరికిన వారిని దొరికినట్లుగా అరెస్టు చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మాజీ ఎంపి, సీనియర్ నాయకులు పి.మధు, సిఐటియు రాష్ట్ర నాయకులు రమణ, బేబిరాణి, నాగేశ్వరరావు, తదితరులను అరెస్ట్ చేశారు. మరోవైపు తమను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన నిర్వహించిన ధర్నాలోనూ అరెస్టల పర్వం సాగింది. 1084 మంది మధ్యాహ్న భోజనం పథకం కార్మికులను అరెస్ట్ చేసి వివిధ స్టేషన్లకు తరలించినట్లు సత్యనారాయణపురం స్టేషన్ సిఐ వెంకటనారాయణ తెలిపారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహాలక్ష్మీ తదితర నేతలు అరెస్టయిన వారిలో ఉన్నారు. వీరి అరెస్టల సందర్భంగా కూడా పెద్దఎత్తున పోలీసులు, ఆందోళనకారుల మధ్య పెనుగులాటలుచోటు చేసుకొని తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అలాగే కాటికాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని దళిత్ సోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందలాది మంది కాటికాపరులు విజయవాడకు తరలి వచ్చారు. అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాటికాపరులు పెద్దఎత్తున చేసిన నినాదాలు హోరెత్తాయి. అలాగే నిందితులను కాపాడుతూ, బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్న భవానీపురం సిఐను తక్షణం సస్పెండ్ చేయాలని బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సివిల్ కోర్టు భవన సముదాయం సమీపంలో న్యాయవాదులు ధర్నాకు దిగారు. పోలీసుల వైఖరికి నిరసనగా ప్రదర్శన చేశారు. నగర పోలీసు కమిషనర్‌తో చర్చించారు. ఇలా పలు నిరసనలతో విజయవాడ నగరంలో సోమవారం దద్దరిల్లిపోయింది.

(వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ప్రతి ధాన్యం గింజా కొనాలి

ధర్నాలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు



ధర్నాలో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆఫ్‌లైన్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయాలని, ఇప్పటివరకు ఆన్‌లైన్ చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ధాన్యం పండించిన రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఆఫ్‌లైన్లో వెళ్లిన ధాన్యానికి ఆన్‌లైన్ చేయకపోవడంతో ఇప్పటి వరకు రైతుల ఖాతాలకు డబ్బులు జమ కాలేదన్నారు. అసలే అప్పులు చేసి భార్యల పుస్తెలు తాకట్టు పెట్టే పంట పండించిన రైతులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోతే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు శాసన మండలిలో అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం జవాబు ఇస్తూ మరో రెండు లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. అయినా ఆఫ్‌లైన్ ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయకుండా రైతులను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారో చెప్పాలన్నారు. స్థానిక అధికారులు చెప్పిన విధంగానే ధాన్యాన్ని మిల్లులకు తోలినట్లు గుర్తు చేశారు. ఇప్పటికీ గోనె సంచుల కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోందన్నారు. అందువల్ల ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ధాన్యం సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన కొన్ని మండలాల్లో ఇప్పటికీ కొంతమంది రైతులకు డబ్బులు జమ కాలేదన్నారు. ఇంకా అనేక చోట్ల ధాన్యం కుప్పల వేసి ఉందన్నారు. పెండింగ్లో ఉన్న ధాన్యం డబ్బులను వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గతవారంలో కురిసిన వర్షాలకు, మినుము రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే నష్టం అంచనాల రూపొందించి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఆయా సంఘాల నాయకులు ఎల్ అజయ్ ఘోష్, వాకా రామచంద్రరావు, శివశంకరరావు, కెరామాంజనేయులు, దుర్గాప్రసాద్, రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు.



టెన్త్ బుక్‌లెట్ ఆవిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు, జెసి నుపూర్, డిఆర్ఒ మోహన్‌కుమార్, డిఇఒ రేణుక, సైన్స్ అధికారి హుస్సేన్

టెన్త్ బుక్లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి రూపొందించిన పదో తరగతి భౌతిక శాస్త్రం వన్ మార్క్, టూ మార్క్ క్వచ్చున్ అండ్ ఆన్సర్స్ బుక్లెట్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆవిష్కరించారు. విజయవాడ కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు 30,134 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. ప్రశ్నలకు జవాబుల బుక్లెట్‌ను రూపొందించిన జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్అజయ్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, డిఇవో సివి రేణుక, సైన్స్ అధికారి హుస్సేన్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో శ్రీదేవి సేవలు అభినందనీయం : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా వి.శ్రీదేవి అందించిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. శ్రీదేవి బదిలీ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరం ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖలో 40 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు అందిస్తున్న శ్రీదేవి ఉమ్మడి కృష్ణాజిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించడం అభినందనీయమన్నారు. జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు పూర్తి చేయడంలో తనదైన శైలిలో పని చేశారన్నారు. జిల్లాకు కేటాయించిన గృహాల్లో ఇప్పటికే 9,800 గృహ నిర్మాణాలను పూర్తి చేయడంలో శ్రీదేవి కీలకపాత్ర పోషించారన్నారు. అనంతరం నూతన గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఎం.రజనీకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, డ్వామా పీడీ జె.సునీత, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, డిఎస్‌వో కె.కోమలిపద్మ, మార్క్‌ఫెడ్ డిఎం నాగమల్లిక తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో 81 అర్జీలు స్వీకరణ

అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ ప్రజల నుండి మొత్తం 81 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం చూపాలని ఆసక్తి అధికారికి ఉండాలని, అప్పుడే అర్జీదారుడికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

ధర్నాలో ఎపి వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ.కమల

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, నెలనెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎపి వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి డిఆర్‌డిఎ, వెలుగు పీడీ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు ఎ.కమల మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విఓఏల కుటుంబాలను రోడ్డున పడేసే, మూడేళ్ళ కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి వేతనాలు లేకుండా, ఏళ్ల తరబడి సంఘాల ఏర్పాటుకు, అభివృద్ధికి, రాత్రీ పగలు తేడా లేకుండా, శ్రమ చేస్తున్న విఓఎలకు మూడు సంవత్సరాల కాల పరిమితి విధించి, తొలగించాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పేదరికాన్ని నిర్మూలించాల్సిందిపోయి పేదలనే నిర్మూలించే చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. అందువల్ల కాల పరిమితి సర్కిల్‌ను వెంటనే రద్దు చేసి వివోఓల ఉపాధిని కాపాడాలని కోరారు. గ్రామ సమైక్య సంఘాల మెర్జ్ పేరుతో, సంఘాలను విడగొట్టడం, కలపడం లాంటి పనులు, సెర్ప్ అధికారులే చేస్తున్నారని, కొత్త వారి ఉపాధికి పాత వారి ఉపాధి పోగొడుతున్నారని అన్నారు. విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయని పక్షంలో మరో పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా వివోఏలు సిద్ధమవుతారని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, అధ్యక్షురాలు చాంద్ బేగం, ఎస్.కె మున్ని, తుళ్లూరు విజయలక్ష్మి, ధారావతు రఘు రామ్, బీమాల అనిత, ఎల్.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

24 నుండి క్షయవ్యాధి నివారణా కార్యక్రమాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఈ నెల 24వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న క్షయవ్యాధి నివారణా కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్తాభారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 24వ తేదీ నుండి 21 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యటించి క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 3వేల మందికిపైగా క్షయవ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వ్యాధిగ్రస్తులకు ముందుల నిమిత్తం నెలకు రు. 500లు ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ రోగులకు సహాయం అందించేందుకు వచ్చే వారు నిక్షయ్ పోర్టల్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ - నూజివీడు ఆర్ అండ్ బి మార్గంలో నున్న ఫ్లైవర్ వద్ద సోమవారం జరిగిన రోడ్ ప్రమాదం లో ఒకరు మతి చెందారు. పాయకాపురం లోని సుందరయ్య నగర్ కు చెందిన గరికపాటి మల్లిఖార్జునరావు (42) ఐస్ క్రీమ్ బండి పై వ్యాపారం చేస్తు జీవనం చేస్తుంటారు. తన బండి పై నున్న కు వస్తుండగా ఫ్లైవర్ కిందకు వచ్చే సరికి ఎదురుగా టిప్పర్ లారీ అతివేగముగా వచ్చి ఢీ కొనడం తో మల్లిఖార్జున రావు కు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతిచెందారు. నున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి మాట్లాడుతూ మండలంలో గొల్లమందల, కంభంపాడు, కోడూరు, అట్లప్రగడ, కొండూరు గ్రామాల్లో వర్షానికి వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. ఎకరానికి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పంట చేతికి వచ్చే దశలో వర్షం వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. రైతుకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణం నష్టపోయిన పంట వివరాలను నమోదు చేయాలని కోరారు.



అనంతరం తాసిల్దార్ చాట్ల వెంకటేశ్వర్లుకి, మండల వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానెం ఆనందరావు, జెట్టి వెంకటేశ్వరరావు, భూక్యా మురళీకృష్ణ, దుడుకు సురేష్, హనుమంతు, రామకృష్ణ, రామారావు, రేగళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యుపిలో విద్యుత్ సవరణల బిల్లు రద్దుపై హర్షం

ప్రజాశక్తి-భవానీపురం

ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ సవరణల బిల్లు-2022 రద్దు చేయాలని చేపట్టిన ఉద్యమంలో విజయం సాధించడం పట్ల యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) సిఐటియు అనుబంధం విజయవాడ సర్కిల్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.రాజు, జి.కనకలింగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల పోరాట స్ఫూర్తితో ఎపిలోనూ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా విద్యుత్ సవరణ బిల్లు-2022 రద్దుకు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాడాలన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి కారుమూరి

ప్రజాశక్తి-భవానీపురం: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికారు. అమ్మవారి అలంకరణ నిమిత్తం 18 గ్రాముల బరువు కలిగిన డైమండ్ బొట్టు, నత్తు మరియు బులాకీలను మంత్రి అందజేశారు. అలాగే మేయర్ రాయన భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం నకు కానుకగా ఛైర్మన్ గారికి అందజేశారు.

డప్పు కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గ్రామ డప్పు కళాకారుల సంఘం సమావేశం సోమవారం పెరుమాళ్ల సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పెరుమాళ్ల సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి చిట్టిబాబు, ఉపాధ్యక్షులుగా కూచిపూడి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా కూచిపూడి ప్రభాకర్‌రావు, కమిటీ సభ్యులుగా దేవయ్య, తమలపాకుల పుల్లయ్య, జయరాజు, మాడుగుల చిన్నబ్రహ్మం, ధారా వెంకటరత్నం, అన్నేపాక కోటేశ్వరరావు, ముల్లంగి తిరపయ్య, ఇశ్రాం వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు మాట్లాడుతూ డప్పు కళాకారులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పెన్షన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలని, ఐడి కార్డులు ఉన్న డప్పు కళాకారులకు ప్రతిఒక్కరికి డప్పు, గజ్జెలు, డ్రెస్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టెన్త్ విద్యార్థుల కోసం భౌతికశాస్త్రం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పదవ తరగతి విద్యార్థులు భౌతిక శాస్త్రంలో అత్యుత్తమ మార్కులు సాధించేందుకుగాను జిల్లా సైన్స్ ఆఫీసర్ మైనం హుస్సేన్ రచించిన పుస్తకాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకుగాను ఈపుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు, జిల్లా సైన్సు అధికారి మైనం హుస్సేన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు గత పది సంవత్సరాలుగా పుస్తకాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛంద రక్తదానం

ప్రజాశక్తి మైలవరం: మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎల్‌బిఆర్‌సిఈ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తహీనత కలిగిన పిల్లలకు ఎన్నో అత్యవసర ఆపరేషన్ల కొరకు డొనేట్ చేసేందుకు బ్లడ్ ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయదలిస్తే డాక్టర్ బి.శివహరిప్రసాద్ 8328461854, జి.నాగిరెడ్డి 9912263268లను సంప్రదించాలని సూచించారు.

వృద్ధులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి-భవానీపురం: ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని ప్రజలంతా వినియోగించుకోవాలని కొత్తపేటలోని షేక్‌రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. సోమవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భవానీపురంలోని శ్రీ వెంకట సాయిశ్రీ వద్ధాశ్రమ సేవాసంఘంలోని వద్దులకు ఆమె వైద్యసేవలు అందించారు. దంత పరీక్షలు నిర్వహించారు. టూత్‌బ్రష్‌లు, పేస్టులు అందించారు. ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా తమ ఆసుపత్రికి తీసురావాలని ఆశ్రమం నిర్వహకురాలు నాగరాజికి చెప్పారు.

'నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు'



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జీవితంలో నిపుణులుగా ఎదగాలంటే కొంత అనుభవం కావాలని, నైపుణ్య శిక్షణతో ఉత్తమ ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఎంఎస్‌ఆర్ ఐటి సర్వీసెస్ కార్పోరేషన్ సంస్థ ఛైర్మన్ ఎం.ఎస్‌ఆర్ అన్నారు. మొగల్‌రాజపురంలోని రెవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన కోడ్ జ్ఞాన్ ఐటి సొల్యూషన్స్ సంస్థ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగం, అకాడెమిక్స్ మధ్య ఉన్న ఖాళీని భర్తీచేసి, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచి ఉపాధికి బాటలు వేసేందుకు కోడ్ జ్ఞాన్ సంస్థ అందిస్తున్న కోర్సులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కళాశాలలో నేర్చుకున్న చదువు ఒక రకమైన జ్ఞానాన్ని ఇస్తుందని, జీవితంలో నిపుణులుగా ఎదగాలంటే కొంత అనుభవం కావాలన్నారు. అటువంటి వారికి నైపుణ్య శిక్షణ అందించి అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కోడ్ జ్ఞాన్ దోహదపడుతుందన్నారు. సంస్థ డైరెక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కడికో వెళ్లనవసరం లేకుండా విద్యార్థులు తాము చదువుకునే కళాశాలల్లో ప్రాజెక్టులు చేసే విధంగా నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. కోడ్ జ్ఞాన్ ఫౌండర్ సాయిరామ్ మాట్లాడుతూ స్కిల్ ఓరియెంటెడ్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగ శాతాన్ని తగ్గించాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు.

ప్రభుత్వ ఆస్తుల లీజుడాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తప్పనిసరి :కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రభుత్వ ఆస్తులు లీజుకు ఇచ్చిన సందర్భాల్లో లీజు డాక్యుమెంట్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ శాఖ వద్ద రిజిస్టర్ చేయించాలని కలక్టర్ రంజిత్ బాషా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన స్పందనలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు, పెట్రోల్ బంకులు, మెడికల్ షాపులు, చేపల, రొయ్యల చెరువులు, టోల్ గేట్స్ లీజ్ డీడ్స్ తప్పనిసరిగా రిజిస్టర్ చేయించాలని, ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ నెల 24వ తేదీ శుక్రవారం గ్రామదర్శిని నిర్వహిస్తున్నట్లు, అధికారులు సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వివిధ శాఖల్లో స్పందన అర్జీల పరిష్కారం కలెక్టర్ సమీక్షించారు. రీఓపెన్ కేసులు 23 వరకు వచ్చాయని, వెంటనే పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీల పెండింగ్ వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఆధార్ డాక్యుమెంట్ అప్డేషన్ జూన్ 14 వరకు ఉచితంగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ నెల 21వ తేదీ జిల్లాలో పాఠశాలల్లో రాగి జావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, అందుకు అనుగుణంగా జిల్లాలోని పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేయాలనిడీఈఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్సీసీ డిప్యూటీ కలెక్టర్ బి. శివనారాయణ రెడ్డి, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, సాంఘిక



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

సంక్షేమ శాఖ డి డి కె.సరస్వతి, ఐసీడీఎస్ పీడీ ఎస్. సువర్ణ, జిల్లా రిజిస్టార్ ఉపేంద్రరావు, సీపీఓ వై. శ్రీలత, ముడా వీసీ రాజ్యలక్ష్మీ, డిఎంఅండ్ హెచ్ డా.గీతాబాయి, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ పాల్గొన్నారు.



చెరువులను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : వాటర్ డే సందర్భంగా ఎన్టీఆర్ వెటర్నరీ సైన్స్ కాలేజీ ఎన్ సి సి విద్యార్థులు కేసరపల్లి గ్రామంలో ఉన్న చెరువు గట్టు మీద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక పాల్గొని మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్సిసి విద్యార్థులు పాల్గొనడం హర్షనీయం అన్నారు. చెరువులను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజల మీద కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. మౌనిక, కమాండింగ్ ఆఫీసర్, కల్నల్ సంజయ్ జాదవ్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కెను అదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-గుడివాడ : ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి అప్పుడుగా పేరు తేచుకున్న అర్కెను యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, ఉపాధ్యాక్షులు సాంబశివారావులు అన్నారు. సోమవారం స్థానిక సత్యానారయణపురంలోని వికాస్ రెయిన్బో స్కూల్లో అధ్వర్యంలో పేద ప్రజలకు అను నిత్యం సేవాలను అందిస్తు డాక్టరెట్ సాధించిన మాచర్ల రామకృష్ణ (ఆర్.కె)ను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని మంగళాపురంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాలన్నారు. కార్డు చేసుకునేందుకు ఎటువంటి రుసుము చెల్లించి అవసరం లేదని వివరించారు కావున కాటుదారులందరి అవకాశాన్ని సద్వినియో గపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీవీ సుబ్బారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీను మృతికి సంతాపం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కార్య దర్శి, రజకుల యూనియన్ ప్రెసిడెంట్ మెకానిక్ శ్రీను ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి బొల్లా వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు లీలా కష్ణ తదితరులు సంతాపం తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యత : ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్పందనలో ఫిర్యాదు దారుల సమస్యలు పరిష్కారమే ప్రధమ ప్రాధాన్యతని జిల్లా ఎస్పీ పి.జాషువ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. సమస్యలు సానుకూలంగా స్పందించి, చట్టపరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని ఈ సంధర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

స్పందనలో అందిన ఫిర్యాదులు

పెనమలూరులో నివాసముండే సరితకు వివాహమై 10 ఏళ్ళు గడిచాయి. అయితే భర్తతో ఉన్న విభేదాల కారణంగా పుట్టింటి వద్దనే ఉంటుంది. బతుకు తెరువు నేపథ్యంలో ఉద్యోగం కోసం అత్తగారింట్లో ఉన్న తన సర్టిఫికెట్స్ ఇవ్వకుండా భర్త ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు చేసింది. గణపేశ్వరంలో తన భర్త తాను వ్యవసాయం చేసుకుంటూ



జీవిస్తుండగా భర్త అనారోగ్య కారణంతో ఒక సంవత్సరం క్రితం మరణించాడని సుకన్య అనే మహిళ తెలిపింది. తన భర్త పేర ఉన్న వ్యవసాయ భూమిని, నివాస గహాన్ని అత్తమామలు, ఆడపడుచు, బావ కలిసి దొంగ సంతకాలు సష్టించి భూమిని లాక్కున్నారని, న్యాయం చేయమని ఫిర్యాదు చేసింది. పమిడిముక్కల నుండి వివాహిత మానస అదనపు కట్నం కోసం తన భర్త, అత్తమామలు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది.

విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : దాతల సహకారంతో పాఠశాలలో అభివద్ధి పనులు చేస్తున్నామని అగ్నిపర్రు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. అగ్నిపర్రు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల మరణించిన నందేటి రాజా గ్లోరియస్ జ్ఞాపకార్థం భర్త మొండితోక బాబురావు విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామ దుస్తులను, క్రీడాపరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నతస్థానాలకు చేరాలను అన్నారు. ఈ



కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు ఫణి, వేణు, తదితరులు పాల్గొన్నారు

టిడిపి సభ్యులపై దాడి హేయం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఎంఎల్సి ఎన్నికల్లో ఓటమి ఫ్రష్టేషన్ అధికార పార్టీ నేతల్లో స్పష్టమవుతోందని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. చట్టాలు చేసి, ప్రజలకు మేలు చేయాల్సిన చట్ట సభల్ని వైసీపీ నేతలు దౌర్జన్యాలకు అడ్డగా మారుస్తున్నారన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనంతా దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు తప్ప ఇంకేమీ లేదన్నారు. పౌరుల హక్కుల్ని హరించే చీకటి జీవో నెం.1ని రద్దు చేయాలంటూ నిరసన తెలియజేస్తున్న టీడీపీ సభ్యులపై వైసీపీ రౌడీలు అసెంబ్లీ వేధికగా దాడి చేయడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజన్నారు.

ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తున్న ప్రభుత్వం : కొనకళ్ల

దేవాలయం లాంటి అసెంబ్లీ సాక్షిగా టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలపై దాడికి పాల్పడ్డ వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్బాబు తీరును కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య)తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు ప్రజాస్వామ్య విలువలను వైసిపి ప్రభుత్వం దిగజారుస్తుందని, దేవాలయం లాంటి అసెంబ్లీ సాక్షిగా వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్బాబు హద్దులు దాటాడం సభ సంప్రదాయాలనే ఈ వైస్సార్సీపీ పార్టీ కూనీ చేస్తుందన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భరించలేక ఉక్రోషంతో టీడీపీ శాసన సభ్యులపై దాడికి పాల్పడ్డారని, దళిత శాసన సభ్యుడు డోలా బాల వీరాంజనేయ స్వామి మీద దాడి హేయమైన చర్య అన్నారు.

మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : కొండేపి ఎమ్మెల్యే అజాతశత్రువు లాంటి గోల వీరాంజనేయ స్వామి పై దాడి అమానుషం ప్రజాస్వామికమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే పై అధికారపక్ష శాసనసభ్యులు దాడికి పాల్పడడం మేయమైన చర్య అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఒక మాయని మచ్చ లాంటి ఉదంతం అని అన్నారు. అలాగే అసెంబ్లీలో వీరాంజనేయ స్వామిపై దాడి చేయడా న్ని ఖండిస్తూ టిడిపి నాయకులు నిరసన తెలిపారు. సోమవారం సాయంత్రం శీతాయలంక వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు బం డే రాఘవ, పాల్గొన్నారు

14న బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజ వికాసానికి దోహదపడే కళా, సాంస్కతిక, సాహిత్య రంగాలలో బహుజనుల ప్రతిభ పాటవాలకు మరింత గుర్తింపు ప్రోత్సాహం అవసరమని ఏపి ఎస్.సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 14 న ఉయ్యూరు లో నిర్వహించ తలపెట్టిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డ్స్ -2023 పంపిణీ కార్యక్రమ పోస్టర్ ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ బహుజన అభ్యున్నతికి విద్య తోపాటు సాహిత్యం, కళలు అవసరమని అన్నారు. అటువంటి చైతన్యాన్ని తీసుకువచ్చేందుకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ స్థాయిలో చేస్తున్న కషి ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో బి.ఎస్.ఏ.రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్, ప్రతినిధులు కె.సురేష్ ,కాటూరి గౌతమి,కోలా దుర్గా భావాని ,నారా గాని రజని తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిపోయి దెబ్బతిన్న పొగాకు రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం మండల నాయకులు తోట సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బాపులపాడు మండలం మల్లవల్లి, రేమల్లి ప్రాంతంలో దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలించారు. తడిసిపోవడం వల్ల కలిగే నష్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు పొగాకు తడిసి దెబ్బతిన్న అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. అధికారులు తక్షణమే తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కౌలు రైతు సంఘం రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



తడిసిన పొగాకు చూపిస్తున్న రైతు

అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో సోమవారం జి. లలిత కుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చాపరాల రాజా, వల్లభనేని సుబ్బారావు, సూరపనేని పరంధామయ్య, మరియు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం లోని పొట్లపాలెం, సుల్తానగరం ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మినుము పంటను వ్యవసాయ అధికారి జి. వి. శివప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరాలు, నూనె గింజల శాస్త్ర వేత్త ల సూచనల ప్రకారం పంటను కోయకుండా ఉన్న పొలంలో గింజలు మొలక రాకుండా 5 శాతం ఉప్పు నీటి ద్రావణం స్ప్రే చేసినట్లయితే కొంత మేరకు మొలక ను అరికట్ట వచ్చునన్నారు. అలానే పనలమీద బూజు రాకుండా 2 గ్రాముల మాంకోజెబ్ లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేసినట్లుయితే బూజు తెగులు కొంత వరకు నివారణ చేయవచ్చని చెప్పారు. నష్టం ఎక్కువ గా వుంటే సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి తో కలిసి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు ల సమక్షంలో పంట నష్ట అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి పొలంలో కూడా రైతులు మరియు అధికారులు తప్పకుండ ఫోటో దిగి భద్రపరచాలన్నారు. ఈ పర్యటనలో పొట్లపాలెం సర్పంచ్ నాగరాజు,పి ఏ సీ ఎస్ అధ్యక్షులు నాగబాబు, రైతులు మారుతీ, ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామ ఇంచార్జి మట్టా మోహన నాంచారయ్య పాల్గొన్నారు.

విఎంసి కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక, రాణిగారి తోట, రామలింగేశ్వర నగర్ ప్రాంతాలలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ, స్థానిక ప్రజల ఇబ్బందులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు. అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. కృష్ణలంక జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ పార్కు పునరుద్ధరికరణ పనులను, సైకిల్ ట్రాక్‌ను పరిశీలించినారు. ఈపర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, ఇఇలు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

స్పందనలో 21 ఆర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన 21 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) శకుంతల, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

సిఎం పర్యటన నేపథ్యంలో సిపిఎం నేతల అరెస్టు దుర్మార్గం

ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరువూరు పర్యటన నేపథ్యంలో సిపిఎం నాయకులను, కార్యకర్తలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా గహనిర్బంధం చేయడం అప్రజాస్వామికమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ పేర్కొన్నారు. సిపిఎం నాయకుల ఇళ్ల వద్ద పోలీసులను ఉంచి, బయటకు రావద్దని హెచ్చరించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఏ.కొండూరు మండలంలో పలు తండాలు, గ్రామాల ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నారని, ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారని, దీనిపై తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసుకోవాలన్న సిపిఎం నేతల ప్రయత్నాన్ని అంగీకరించకుండా పోలీసులు ఈ విధమైన చర్యలకు పాల్పడటం గర్హనీయమన్నారు. ఆరేళ్ల నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోను ప్రత్యేకంగా ఏ.కొండూరు మండలంలో కిడ్నీ సమస్యపై పోరాడుతున్న ప్రజలను కోర్కెలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించటం తగదన్నారు. మైలవరం, ఏ.కొండూరు, తిరువూరు, విస్సన్నపేట మండలాల్లో కిడ్నీ సమస్యతోపాటు రైతాంగం, వివిధ ప్రజాసమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు. వీటిపై ప్రభుత్వాన్ని సిపిఎం నేతలు నిలదీస్తారనే భయంతోనే గహనిర్బంధాన్ని ప్రయోగించారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తగిన చర్యలు చేపట్టాలని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామపరిధిలోని ప్లాట్ నెం.103 శ్రీ తేజ రెసిడెన్సి, వివేకానంద నగర్ కాపురస్తులు మైనేని శివ నాగేశ్వరరావు గారి కుమారుడు మైనేని మల్లిఖార్జున వరప్రసాద్ (సెల్ నెం. 8500981849) గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా క్లయింటు అయిన మల్లిఖార్జున వరప్రసాద్ అను వారికి తోట్లవల్లూరు మండలం, గరికపర్రు గ్రామంలో ఖాళీ నివేశన స్థలం కలదు. దానిని నా క్లయింటు, అతని తండ్రి శివనాగేశ్వరరావు మరియు అతని సోదరుడు కేశవరావుతో కలిసి పార్టీషన్ దస్తావేజును వ్రాసుకొని డాక్యుమెంట్ నెం. 3804/2002గా ది.11-12-2002న ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు గారి ఆఫీసులో రిజిష్టరు చేసుకొనుట జరిగినది. ఆ డాక్యుమెంటులోని ఎ,బి,సి షెడ్యూళ్ళలో నా క్లయింటుకు బి షెడ్యూలు దాఖలా ఆస్తిగా చ.గ. 435.6లు నివేశన స్థలం సంక్రమించినది. సదరు ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ నిమిత్తం ఉయ్యూరు సెంటర్‌కు తీసుకువెళు చుండగా మార్గమధ్యంలో పోయినది. వచ్చిన మార్గములో వెతికిననూ కనిపించలేదు. చుట్టుప్రక్కల వారిని విచారించినా ఫలితం కలుగలేదు.

కాబట్టి పై నెంబరు గల ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా పైన పేర్కొన్న నా క్లయింటు అడ్రసుకు గాని లేదా దిగువ పేర్కొన్న నా అడ్రసుకు గానీ అందజేయవలసినదిగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా కోరుచున్నాను.

ఇట్లు
వీరంకి శివప్రసాద్,
శివాలయం రోడ్డు,
ఉయ్యూరు. కృష్ణాజిల్లా.
సెల్ : 9849833249

IN THE COURT OF THE 8th ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
O.S. No. 272/2013

Between:
1. Oruganti Ravindra Babu
2. Parvatham venkata Uma maheswara reddy
... Plaintiff
AND
Guggilam Chakradhara Rao & Others
.... Defendents

To,
D-22: Abdul Wahed, S/o (Late) Khaja Shamshuddin.
D-23: Ameerunnisa Begum,
D-24: Sheer Farhaz Begum, D/o (Late) Khaja Shamshuddin, D.No. 75-5-30, President Street, Bhavanipuram, Vijayawada.
D-25: Shaik Hussain, S/o. (Late) Shaik Anwar Basha.
D-26: Shaik Karimunnisa Begum, D/o. (Late) Shaik Anwar Basha., D.No. 75-4-77, Rangoon Saheb Street, Bhavanipuram, Vijayawada.
D-27: Mohammed Abdul Kareem, S/o. Yakub,
D-28: Mohammed Abdul Basheer, S/o. Abdul Kareem,
D-29: Mohammed Abdul Sadiq, S/o. Abdul Kareem.,
D-30: Mohammed Abdul Saleem, S/o. Abdul Kareem.,
D-31: Mohammed Mallika Begum, D/o. Abdul Kareem., D.No.7-10-19, Gulam Abbas Street. Mahanthipuram, Vijayawada.
.... Respondent

పై నెంబరు దావాలో ప్రతివాదులు 22 నుండి 31 వరకు అయిన Abdul Wahed, Ameerunnisa Begum, Sheer Farhaz Begum, Shaik Hussain, Shaik Karimunnisa Begum, Mohammed Abdul Kareem, Mohammed Abdul Basheer, Mohammed Abdul Sadiq, Mohammed Abdul Saleem, Mohammed Mallika Begum, నోటీసులను కోర్టు వారి ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు బై పబ్లికేషన్ ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున సదరు ప్రతివాదులు 22 నుండి 31 వరకు వారు ది. 24-03-2023 తేదీన ఉదయం గం.10.30 ని.లకు శ్రీకోర్టు వారి ముందు ప్రత్యక్షముగా గానీ లేదా మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

VIJAYAWADA — **T. Bhairraju,** Advocate
Dt.20-03-2023 — S.N.Puram, VIJAYAWADA

స్పందనలో 81 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : సోమవారం స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్‌లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో 81 వినతులు నమోదయ్యాయి. ఈకార్యక్రమంలో డిఎస్‌వో పి కోమలి పద్మ, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, డ్వామా పిడి జె. సునీత, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, డిసివో సిహెచ్ శైలజ, డిఆర్‌డిఏ పీడి కె. శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె.అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, హౌసింగ్ పీడి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి యం. విజయభారతి పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో 55 అర్జీలు

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన'లో 55 ఫిర్యాదులు అందాయి. వీటిలో నగదు లావాదేవీలకు సంబంధించినవి 14, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు 7, సివిల్ వివాదాలు 7, వివిధ మోసాలు 8, ఇంటి అద్దె విషయం 2, త్వరగా పరిష్కరించాల్సినవి 1, దొంగతనానికి చెందిన 2, ఇతర చిన్న చిన్న వివాదాలు, సమస్యలు, సంఘటనలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయి.



కలెక్టర్ డిల్లీరావుకు సన్మానం

ప్రజాశక్తి - విజయవాడ : తిరువూరులో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలు అందుకున్న జిల్లా కలెక్టర్ డిల్లీరావును జిల్లా అధికారులపక్షాన సోమవారం కలెక్టరేట్‌లోని పింగళివెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్. డ్వామా పిడి జె. సునీత, డిఇవో సివి రేణుక, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని యం విజయభారతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి. వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, లంకపల్లి
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2023 — **తేది:20-3-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, లంకపల్లి గ్రామపంచాయతి నందు 2023-2024 సం॥మునకు అనగా ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 27-03-2023న సోమవారం ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను గం. 12.00 లకు టెండరుదారుల సమక్షంల్లో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధిలైట్లు నిర్వహణకు ఒకరు (1)	"	"
3.	స్వీపర్ ఒకరు (1)	"	"

నోట్ : 1) గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.

(సం) ఎం.విజయదుర్గ
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, లంకపల్లి.

గ్రామపంచాయతీ కార్యాలయం, కె.తాడేపల్లి
విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

టెండరు ప్రకటన — **తేది : 20-3-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, కె.తాడేపల్లి గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయము నందు ది. 25-3-2023 ఉదయం 11 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	స్వీపర్లు	8	రూ.3000/-
2.	ఎలక్ట్రీషియన్	2	
3.	ట్రాక్టర్ డ్రైవర్	1	
4.	ట్యాంక్ ఆపరేటర్స్	3	
5.	కంప్యూటర్ ఆపరేటర్	1	

నోట్ :- గతంలో చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర డ్రైవర్లకు టి అండ్ టి లైసెన్సు కలిగి యుండవలెను. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుట, నిరాకరించుటకు ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడదు.

సం/- వి.గోపాలరావు — **సం/-కె.మురళీమోహన్**
సర్పంచ్ — **పంచాయతీ కార్యదర్శి,**
గ్రామపంచాయతీ, కె.తాడేపల్లి — **గ్రామపంచాయతీ, కె.తాడేపల్లి.**

గోపినేనిపాలెం గ్రామపంచాయతీ
టెండర్ ప్రకటన — **తేదీ 20-3-2023**

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామపంచాయతీ లో కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 1-04-2023 నుండి01-03-2024, వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 24-03-2023 తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు సాయంత్రం 5.00 గంటలకు హాజరైన టెండర్ల ద్వారా సమక్షంలో తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయం పని చేయు వేళల యందు గ్రామపంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసు కోగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	పారిశుధ్య నిర్వాహణకు స్వీపర్లు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
3.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్ట్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// బాణావత్ శ్రీనివాసరావు — **సం// షేక్ మస్తాన్‌వల్లి**
సర్పంచ్ — **పంచాయితీ కార్యదర్శి**
గ్రామ పంచాయతి, గోపినేనిపాలెం — **గ్రామ పంచాయతి, గోపినేనిపాలెం**

గ్రామ పంచాయతీ కార్యాలయం-గుడ్లవల్లేరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:10/2023 — **తేదీ: 20.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులను నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తులను సప్లయి చేయుటకుగాను ది. 28-3-2023వ తేదీ మంగళవారం ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు డిపాజిట్లు చెల్లించిన వారి వద్ద నుండి స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులను మరియు ఇతర వివరములకు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు 30 మంది వ్యక్తులను సప్లయి చేయుట (20మంది పురుషులు 10 మంది స్త్రీలు)	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.5000/-
2.	పారిశుధ్య ట్రాక్టర్లు-2, వ్యాన్ నడుపుటకు-1 (మొత్తం ముగ్గురు) డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తులయి వుండాలి.	1.4.2023 నుండి 31.3.2024 వరకు	రూ.5000/-
3.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు సహాయకులు -5 (అయిదు) వ్యక్తుల సేవలు	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.5000/-
4.	నీటి సరఫరా నిర్వహణకు-2 (ఇద్దరు) ఆపరేటర్లు	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.5000/-
5.	వీధి దీపముల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రం	1.4.2023 నుండి 1.3.2024 వరకు	రూ.5000/-

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ ఆమోదం పొందిన తదుపరి శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు ఇచ్చిన పిదప గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి కాంట్రాక్టు సిబ్బంది (టెండరుదారునకు) ఎపెఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

గమనిక : 1) పైన ఉదహరించిన టెండరుల తాలూకు దాఖలు చేయువారు సదరు టెండరు ధరావత్తు నగదు రూపములో చెల్లించి రశీదులు పొంది సదరు రశీదును టెండరు షెడ్యూలునకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ఈ విషయములో ఎటువంటి మార్పు వుండదని గమనించగలరు.
2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చెల్లించబడును.
ప్రభుత్వ షరతులకు లోబడి లేబర్ ఆఫీసర్- యన్.ఎం.ఆర్. డైలీ రేటుకు అనుసరించి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకోవచ్చును.

సం॥ ఎ.జె.ఎల్.నరసింహారావు,
పంచాయతీ కార్యదర్శి
గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, గుడ్లవల్లేరు
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 10/2023 — **తేది:20-3-2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీకి 2023-24 సం॥నికి కావలసిన ప్రజారోగ్య సామాగ్రి, పిడబ్ల్యుఎస్ సామాగ్రి, స్టేషనరీ సరఫరా చేయుటకుగాను ది.28-3-2023వ తేదీ ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు గ్రామపంచాయతీకార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 4.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుదార్లు నిర్ణీత డిపాజిట్ చెల్లించి సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరించబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయ పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	రిమార్కులు
1.	ప్రజారోగ్య సామాగ్రి	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ5000/-
2.	పంపుల సామాగ్రి	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ5000/-
3.	స్టేషనరీ	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ5000/-

నోట్ : పంచాయతీ నిధుల నిల్వలను బట్టి బిల్లులు చెల్లించబడును. మెటీరియల్ నాణ్యత లేని యెడల సరుకు తిప్పి పంపబడును.

సం॥ ఎ.జె.ఎల్.నరసింహారావు
పంచాయతీ కార్యదర్శి
గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ.

'దివిసీమలోని దేవాలయాల చరిత్ర' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : 'దివిసీమలోని దేవాలయాల చరిత్ర' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. దివి సమాచారం ఎడిటర్ పాత్రికేయుడు తుర్లపాటి రామ్మోహన్రావు రచించిన మన ఊరు మన దేవత గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమాల లో విశ్వానంద స్వామీజీ తో కలసి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఈ పుస్తకాన్ని గాంధీ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ దివిసీమలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి అక్కడి ఆలయాలు గ్రామ దేవతల ఆలయాల చరిత్రకు అక్షర రూపం కల్పించడం అభినందనీయమన్నారు. తెలుగు నాట దేవాలయాలపై రాజకీయ ప్రాబల్యం నానాటికి పెరిగిపోవడం ఆందోళనకర విషయమని అన్నారు. విశ్వానంద స్వామీజీ మాట్లాడుతూ తుర్లపాటి రామ్మోహన్ రావు రచించిన మన ఊరు మన దేవత గ్రంథం ఆధ్యాత్మిక సమాచారాన్ని అందించే మహా గ్రంథంగా తెలిపారు. ప్రముఖ రచయిత డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్, రామ్ లీలా వేణుగోపాల శర్మ, మతి శ్రీనివాసరావు, మాదివాడ వెంకట కష్ణారావు తదితరులు పాల్గొని గ్రంథకర్త తుర్లపాటి రామ్మోహన్రావును ఘనంగా సత్కరించారు



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధ ప్రసాద్, విశ్వానంద స్వామీజీ

ఒడిఎఫ్ కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటన

ప్రజాశక్తి-మోపిదేవి : ఒడిఎఫ్ కేంద్ర ప్రభుత్వ బృందం మోపిదేవి మండలంలో విస్తృతంగా పర్యటించింది. మండల కేంద్రమైన మోపిదేవి గ్రామపంచాయతీ పరిధిలో ఒడిఎఫ్ టీం లీడర్ కడియాల కుమార్ ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించింది. పంచాయతీ కార్యదర్శి కమిలి త్రిపుర సుందరి పర్యవేక్షణలో కడియాల కుమార్ అంగన్ వాడీలు, డ్రైనేజీ వ్యవస్థ, పంచాయతీ కార్యాలయం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, పాఠశాలలను పరిశీలించింది. సర్పంచ్ నందిగం మేరీరాణీ, గ్రామ ప్రముఖులు నందిగం అభిషేక రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి నాగాయలంక** : ఒడిఎఫ్ కేంద్ర ప్రభుత్వ బృందం నాగాయలంక మండలంలో విస్తృత పరిశీలనలు నిర్వహించింది. మండల కేంద్రమైన నాగాయలంక గ్రామపంచాయతీ పరిధిలో ఒడిఎఫ్ టీం లీడర్ కడియాల కుమార్, రాము ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి జె.హెచ్.వి పవన్ కుమార్ పర్యవేక్షణలో కడియాల కుమార్ అంగన్ వాడీలు, డ్రైనేజీ వ్యవస్థ, పంచాయతీ కార్యాలయం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, పాఠశాలలను పరిశీలించారు. సర్పంచ్ కైతేపల్లి అంకాలు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారిపాలెం గ్రామ పంచాయతీలోని బీసీ కాలనీ వద్ద ఉపాధి హామీ పథకం పనులతో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఐదు లక్షల 30 వేల రూపాయలతో రోడ్డును నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ బొప్పన శ్రీనివాస్ తెలిపారు.

18 వరకు పోలీస్ యాక్ట్ అమలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బందరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మార్చ్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డిఎస్పీ మాసూం బాషా తెలిపారు. ఈ మేరకు స్థానిక డిఎస్పీ కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు, నిరసన దీక్షలు, బహిరంగ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. అలాంటి కార్యక్రమాలు నిర్వహించదలచిన వ్యక్తులు ముందుగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వాసవి క్లబ్ అధ్యక్షులు ద్రోణ పూర్ణచంద్రరావు ప్రారంభించి మాట్లా డారు. ఈ శిబిరం కార్యాల యంలో ప్రతి నెల మొదటి ఆదివారం, మూడో సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. అన్ని రకాల వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తామని అన్నారు. హెూమి యో వైద్యులు మణికంఠ 50 మంది రోగు లను పరీక్షించి మందులు పంపిణీ చేశారు

న్యాయం చేయాలని సిపికి వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆభరణ జ్యూయలర్స్ పేరుతో నిర్వాహకులు పెద్ద మొత్తంలో క్రైస్తవుల వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేశారని తగు న్యాయం చేయాలని కోరుతూ నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షులు జాన్ మార్క్ సోమవారం నగరంలోని సిపి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ క్రాంతి రాణాను కలసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిక వడ్డీ ఆశ చూపించి మహిళలు, క్రైస్తవ బోధకుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారన్నారు. జిల్లాకు ఒక కేంద్రం చొప్పున ఏర్పాటుచేసి కొంత మంది సిబ్బందితో డబ్బులను వసూలు చేశారని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని వెంటనే తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారని న్యాయంచేయాలని కోరినట్లు తెలిపారు. సిపిని కలిసిన వారిలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు రాష్ట్ర అధ్యక్షులు అనిల్‌కుమార్, ప్రదానకార్యదర్శి డేవిడ్ మార్క్, కోశాధికారి వై.శేఖర్‌బాబు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : స్థానిక సంస్థల్లో క్యాజువల్ వేకెన్సీస్ ఎన్నికలు నిర్వహణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ బంగ్లాలో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉయ్యూరు జడ్పీటీసీ స్థానానికి, ఉంగుటూరు మండలం తేలప్రోలు ఎంపీటీసీ స్థానానికి, జిల్లాలో 2 సర్పంచ్ స్థానాలు, 32 వార్డు మెంబర్ల స్థానాల ఖాళీలకు ఎన్నికల నిర్వహణకు త్వరలో నోటిఫికేషన్ జారీకానున్నదని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్కు అవసరమైన ఈవీఎంలు, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల ఎన్నికల పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సు పోలింగ్ కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా సిద్ధం చేయాలని, వీటికి అదనంగా 10 శాతం రిజర్వ్ సిద్ధం చేయాలన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే ఆర్వో, ఏఆర్వో, పీఓ, ఏపీఓ, తదితర పోలింగ్ సిబ్బందిని నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం.వెంక టేశ్వర్లు, జడ్ పి ఇంఛార్జి సీఈఓ జి.శ్రీనివాసరావు, కేఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- మంత్రి రాంబాబుకు యనమలకుదురు వంతెన సాధన సమితి వినతి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో : కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు లాకుల సెంటర్ వద్ద అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని యనమలకుదురు వంతెన సాధన సమితి కోరింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావును వెంట వంతెన సాధన సమితి నాయకులు సోమవారం జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబుకు వినతి పత్రం అందించారు. 11 సంవత్సరాలుగా వంతెన నిర్మాణం పూర్తి కాలేదని సాధన సమితి నాయకులు మంత్రికి వివరించారు. 50 వేల జనాభా ఉన్న యనమలకుదురులో ఎక్కువ మంది ప్రజలు జీవనోపాధి కోసం రోజువారీ శిధిలావస్థకు చేరిన ఇరుకైన పాతవంతెనపై ప్రయాణించాల్సి వస్తోందని చెప్పారు. నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవ్వడంతో సమీపంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధి పనులకు వెళ్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, అవసరమైన నిధులు విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న నూతన వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రిని కోరారు.

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక పంట పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని వేలాడుతున్న యువకుడి మృతదేహాన్ని సోమవారం పోలీసులు కనుగొన్నారు. స్థానికులను విచారించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన నల్లబోతుల గోపీచంద్‌గా (21) గుర్తించారు. కొంతకాలంగా గోపీచంద్ మద్యానికి బానిసయ్యాడని నిత్యం మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వాలంటూ వేధించేవాడని మృతిని తల్లి తెలిపింది. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

అంగన్‌వాడీల అరెస్టు దుర్మార్గం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : సమస్యల పరిష్కారం కోసం విజయవాడ వస్తున్న అంగన్‌వాడీలను అరెస్టు చేయడం శోచనీయమనిసిఐటియు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి వర్యులు కే దుర్గారావు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శులు భూపతి రమణారావు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అనుమతి కోరిన ధర్నాకు అనుమతి ఇవ్వకుండా, వచ్చిన వారిని వచ్చినట్లు దారుణంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ధర్నాలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి



ప్రజాశక్తి - విజయవాడ : గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం వీరిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ. 20లకు పెంచాలని కోరారు. ఈ పథకానికి బడ్జెట్‌ను పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురైనవారికి నష్టపరిహారం చెల్లించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, మౌలిక సదుపాయాలు అయిన మంచినీరు, వంటషెడ్, వంటపాత్రలు, గ్యాస్టవ్ ప్రభుత్వమే కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహాలక్ష్మి,, నాగమణి, వివిధ జిల్లాల నాయకులు సమ్మక్క, మంగళశ్రీ, జయమ్మ, సిఐటియు శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కే.ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ఏ.కమల, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ .వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నైనవరంలోనే స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : నైనవరం గ్రామంలో ఇళ్ల స్థలాల లబ్ధిదారుల సమావేశమం సోమవారం జరిగింది. ఈ సమావేశంకు మాజీ సర్పంచ్ మాతంగి ఆంజనేయులు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం 2020 లో పట్టాలు ఇచ్చినా స్థలాలు చూపలేదన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేదలకు ప్రభుత్వం గ్రామానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాతపాడు లేఔట్ లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం వల్ల రోజువారి పనులు చేసుకునే వాళ్ళం అంత దూరము వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటోం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల స్థలాల లబ్ధిదారులు సత్తు శీను, షేక్ బాజీ, కళావతి షేక్ బుజ్జి,శ్రీనివాసరావు, చిన్న గంగాభవాని ,విజయలక్ష్మి ,రాణి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆందోళన



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ పేద మధ్య తరగతి వర్గాలకు గుదిబండగా మారిందని ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు కె బేబీ సరోజిని ఎల్ పార్వతి అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో కొండపల్లి శాంతినగర్‌లో సోమవారం ఆందోళన నిర్వహించారు. గ్యాస్ సిలిండర్లు ప్రదర్శించి కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు.ఐద్వా మండల కమిటీ సభ్యులు ఎస్ వెంకటరమణ, సిహెచ్ స్వరూపరాణి, స్థానిక మహిళలు రత్నం, కళ్యాణి, వి హైమావతి, సంషేద్ బేగం, పి లక్ష్మీ పాల్గొన్నారు.

సాయం అందజేత

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : అధైర్య పడవద్దని, పోలీసుశాఖ అండగా ఉంటుందని అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబానికి జిల్లా ఎస్పీ పి జాషువా ధైర్యం చెప్పారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూములో విధులు నిర్వర్తిస్తూ జనవరి 4వ తేదీ మరణించిన ఎస్ఐ ఎం. రాంబాబుకు శాఖాపరంగా రావలసిన కార్పస్ ఫండ్ రూ 1 లక్ష, వీడో ఫండ్ రూ 50 వేల చెక్కును ఎస్ఐ భార్య మహాలక్ష్మికి సోమవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ అందించారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్థానిక విఎంసిలోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో సోమవారం మేయర్ అధ్యక్షతన స్పందన కార్యక్రమం జరిగింది. నగర కమిషనర్‌తో పాటు ఆయా విభాగాల ఉన్నతాధికారుల సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మేయర్‌తో పాటు కమిషనర్ స్వీకరించారు. విఎంసి స్పందన కార్యక్రమంలో ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంనకు సంబంధించి తొమ్మిది అర్జీలను స్వీకరించగా, పట్టణ ప్రణాళిక విభాగం మూడు, పబ్లిక్ హెల్త్ విభాగం మూడు, రెవిన్యూ నాలుగు, జాయింట్ డైరెక్టర్ (అమత్) రెండు అర్జీలను స్వీకరంచారు.

కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమ మైనింగ్ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో జరిగిన అక్రమ మైనింగ్ ప్రదేశాలను ఆంధ్రప్రదేశ్ అటవీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి, ఎన్టీఆర్ విజయవాడ జిల్లా యంత్రాంగంతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీ సోమవారం పరిశీలించింది. కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, పి నైనవరం గ్రామాల పరిధిలో జరిగిన అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై మాజీ సైనికుడు పిల్లి సురేంద్రబాబు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)లో ఓఎ నెం.53/2023 పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎన్‌జిటి ఆదేశాల మేరకు అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్‌ఓ త్రిమూర్తులు రెడ్డి, ఎన్టీఆర్ విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్‌తో పాటు కాలుష్య నియంత్రణ మండలి అధికారి, పిటిషనర్, ఆయన న్యాయవాదితో కూడిన ఈ కమిటీ కొత్తూరు తాడేపల్లిలోని అక్రమ మైనింగ్ స్థలాలను పరిశీలించింది. సుమారు 600 ఎకరాల అటవీ భూమిని అక్రమంగా తవ్వేశారని పిటిషనర్ సురేంద్రబాబు తెలిపారు. పోలవరం కుడికాల్వతో పాటు కాలువ కట్టను కూడా తవ్వినట్లు తెలిపారు. విజయవాడ తహశీల్దార్ జాహ్నవి, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ రేంజర్ విజయశేఖర్ తదితరులు కమిటీ వెంట ఉన్నారు.

సిఐను సస్పెండ్ చేయాలని న్యాయవాదుల ధర్నా


విజయవాడలో...

ప్రజాశక్తి-విజయవాడ : నిందితుల పక్షాన కొమ్ము కాస్తూ బాధిత న్యాయవాది కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేసిన భవానీపురం సిఐ ఉమర్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది న్యాయవాదులు విజయవాడ కోర్టు సముదాయం ఏరియాలోని నాలుగు కూడలిలో వందలాది మంది న్యాయవాదులు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిఐను తక్షణమే సస్పెండ్ చేయాలని, బాధిత కుటంబానికి న్యాయం చేయాలని, నిందితుడిని తక్షణం అరెస్ట్ చేయాలని కోరుతూ న్యాయవాదులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ధర్నా కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగింది. ఆందోళన ఉధృతం అవుతుందనే సంకేతాలు అందడంతో నేరుగా నగర పోలీసు కమిషనర్ రంగంలోకి దిగి ఒక డిసిపి, ఇద్దరు ఎసిపిలను న్యాయవాదుల వద్దకు చర్చలకు పంపించారు. పోలీసు అధికారులతో మాట్లాడిన న్యాయవాదులు, అనంతరం పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా బార్ అసోసియేషన్ వినతిపత్రం అందజేసి, వారి డిమాండ్స్‌ను సిపికి వివరించారు. న్యాయవాదులు పెట్టిన డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించడానికి సిపి అంగీకరించినట్లు బార్ అసోసియేషన్ నాయకులు వివరించారు. ధర్నా సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి విష్ణువర్ధన్, గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాధరపురం నివాసి అయిన ఓ న్యాయవాది కుమార్తె (10 సంవత్సరాలు) పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన అదే ప్రాంతానికి చెందిన వినయ్ (మైనర్) అనే అతనిని కఠినంగా శిక్షించాలని భవానీపురం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి ఈ నెల 7న వెళ్లిన సందర్భంలో నిందితుడి పట్ల కొమ్ముకాస్తూ, బాధిత కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఆరోజు అర్ధరాత్రి వరకు స్టేషన్‌లోనే ఉంచిన సిఐ ఉమర్‌ను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐను సస్పెండ్ చేసేంత వరకు విజయవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బాయ్‌కాట్ చేస్తామని, మంగళ వారం కూడా న్యాయవాదులందరూ విధులకు గైర్హాజరవు తున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పరగటి రవీంద్రబాబు, సహాయ కార్యదర్శికెకెఎన్ కిరణ్‌కుమార్ (శాయి), కోశాధికారి సి. రామకృష్ణ, నాయకులు చిన్నారావు,న్యాయవాదులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - భవానీపురం :** పోలీసులు నిర్లక్ష్యవైఖరిపై ఐద్వా పశ్చిమ నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి, విక్రం లక్ష్మి, స్వప్నలు బాలిక ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకూ ఐద్వా అండగా ఉంటుందని తెలిపారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులకు గైర్హాజరయ్యారు. బార్ అసోసియేషన్ సెక్రెటరీ దామాల సంతోష్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, అన్నేపాక కాంతారావు, కరణం నరసింహారావు, దాసరి నాగేశ్వరరావు, ఆర్‌విఎల్ ప్రసాద్, బసవరాజు, ఆంజనేయులు, పూలా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నె కంటి జీవరత్నం ఆధ్వర్యంలో న్యాయవాదులు నిధులు బహిష్కరించారు. సీనియర్ న్యాయవాదులు బండి మల్లిఖార్జునరావు, బొందలపాటి రామకష్ణ, ఎస్పీ జాఫర్, గంట నాగేశ్వరావు, డి కమలాకర్, యన్ సాగర్, ఎం వజ్రయ్య, ఈ సుజాత, దివ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
21 మార్చి 2023



ధర్నాలో నేతలు

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, విద్యార్థి, యువజన సంఘాల నేతలు



జిఓ 1 రద్దు చేయాల్సిందే...

జిఓ నెంబరు 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రం ముందున్న అంబేద్కర్ విగ్రహం నుండి సోమవారం అసెంబ్లీకి బయలుదేరిన పోరాట కమిటీ, సిపిఎం, సిపిఐ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు, వి.వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వనజ, టిడిపి నాయకులు రఘు, పరుచూరి ప్రసాదు, కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు తదతరులను అరెస్టు చేసి వేర్వేరు స్టేషన్లకు తరలించారు. అరెస్టు సమయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. నాయకులను ఈడ్చివేశారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులను ఎత్తి బస్సుల్లో ఎక్కించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగానూ, అక్కడే దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతుగా నాయకులు కృష్ణలంక పోలీసుస్టేషన్లో నిరాహారదీక్షకు చేపట్టారు. ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే వరకూ ఊరుకునేది లేదని బైఠాయించారు. అంతకు ముందు కళాక్షేత్రం వద్ద నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


వి.కృష్ణయ్య


వి.వెంకటేశ్వర్లు






కె.రామకృష్ణ, వై.వెంకటేశ్వరరావు

నాయకుల అరెస్టు


అక్కినేని వనజ


టిఎన్‌టియుసి నేతలు







స్వల్పగాయమైన దృశ్యం




ఎన్‌సిహెచ్.సుప్రజ


ధర్నాలో సిహెచ్.నర్సింగరావు తదితరులు


పాయకాపురం పోలీసుస్టేషన్ వద్ద


రోడ్డుపై బైఠాయించిన బాబూరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు

అంగన్వాడీలపై పోలీసుల దౌర్జన్యం

- **2,630 మంది అరెస్టు, నిర్బంధం**
- **వివిధ స్టేషన్లకు పలువురు నేతల తరలింపు**
- **స్టేషన్ల వద్దా ధర్నాకు దిగిన అంగన్వాడీలు**

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడ తరలివచ్చిన వందలాదిమంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. ముందుగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడ పిలుపులో భాగంగా విజయవాడ ధర్నా చౌక్ వద్దకు వచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అక్కడికి చేరుకోనీకుండా ఎక్కడికక్కడే అరెస్టులు చేశారు. ధర్నా చౌక్‌లో వందలాదిమంది అంగన్వాడీలను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో లెనిన్ సెంటర్ సమీపంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్దకు పెద్దఎత్తున చేరిన అంగన్వాడీలు అక్కడే బైఠాయించి నిరసన చేపట్టారు. నిరసన దీక్షకు దిగారు. రాస్తారోకో చేసి ఏలూరు రోడ్డును దిగ్బంధించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేసి వివిధ వాహనాల్లో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసుల దౌర్జన్యంతో పలువురు మహిళలకు గాయాలయ్యాయి. విజయవాడకు చెందిన అంగన్వాడీ టీచర్ బుజ్జి గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమెను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు మొత్తం 2,630 మందిని అరెస్టు చేశారు. వీరిలో వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు 130 మందిని, అజిత్ సింగ్ నగర్ పిఎస్‌కు 200 మంది, మాచవరం పిఎస్‌కు 50 మంది, గవర్నర్‌పేట పిఎస్‌కు 160 మంది, కందుకూరు కళ్యాణ మండపానికి 600 మంది, కష్ణలంక పిఎస్‌కు 100, హెడ్ క్వార్టర్స్ 245 మంది, ఎఆర్ గ్రౌండ్‌కు 400 మంది, పడమట పిఎస్‌కు 390, భవానీపురం పిఎస్‌కు 97, నున్న పిఎస్‌కు 160, ఇబ్రహీంపట్నం పిఎస్‌కు 107 మందిని తరలించారు. అరెస్టయిన వారిలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిఐటియు రాష్ట్ర కె.ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి.హెచ్ శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సి.హెచ్ సుప్రజ, నాయకులు ఏ.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. విజయవాడలో అరెస్టయిన అంగన్వాడీ మహిళలతో వివిధ స్టేషన్లు నిండిపోయాయి. దీంతో కళ్యాణ మండపాల్లోనూ అంగన్వాడీలను నిర్బంధించారు. ఏలూరు రోడ్డు పడవల రేవు, బిఆర్‌టిఎస్ రోడ్డులోనూ అంగన్వాడీల బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. అరెస్టు చేసిన నిరసనకారులను ఇబ్రహీంపట్నం, సింగ్‌నగర్, నున్న తదితర పోలీసుస్టేషన్లకు తరలించారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ధర్నా చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల వద్ద అంగన్వాడీలకు సిఐటియు, సిపిఎం నేతలు సంఘీభావం తెలిపారు. విజయవాడ నున్న పోలీస్ స్టేషన్ వద్దా అంగన్వాడీలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అంగన్వాడీల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ దమనకాండను నిరసించారు. పెత్తందారులపై యుద్ధం అంటూ పేద మహిళ అంగన్వాడీలపై ప్రభుత్వం యుద్ధం చేస్తోందని విమర్శించారు. ధర్నాకు ముందస్తు అనుమతి కోరినా అనుమతి ఇవ్వకుండా వచ్చిన వారిని వచ్చినట్టు విచక్షణారహితంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీలకు గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రకటన చేసి సిఎం తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలన్నారు. యూనియన్ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని కోరారు. అంగన్వాడీ వర్కర్లకు ఫేస్ రికగ్నిజేషన్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. వారిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు, గ్రాడ్యుటీ, టిఎ, డిఎలు అమలు చేయాని విజ్ఞప్తి చేశారు. ఇంకా కృష్ణాజిల్లా గుడివాడ, గన్నవరం, పెదపారుపూడి, ఉయ్యూరు, హనుమాన్ జంక్షన్లలో అంగన్వాడీలను పోలీసులు అడ్డుకుని విజయవాడ ధర్నాకు రాకుండా చేశారు.

ముందస్తు అరెస్టులు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక రైల్వేస్టేషన్‌లో రైలులో ప్రయాణం చేస్తున్న పులువురు అంగన్వాడీలను టూటౌన్ సిఐ తులసీధర్ నేతృత్వంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మ్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరని హెచ్చరించారు. **ప్రజాశక్తి-గన్నవరం:** మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలను గన్నవరంలో పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వైజాగ్, రాజమండ్రి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, ఏలూరు, హనుమాన్ జంక్షన్ గన్నవరం ఏరియా నుండి ధర్నాకు వెళుతున్న 30 మంది కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఐటియు కష్ణాజిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావును కూడా అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం సిఐటియు నాయకులు బ్రహ్మచారి, మరియదాసు, మిరప నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, సూరగాని సాంబశివరావు తదితరులు వారిని పరామర్శించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. అలాగే అంబాజీపేట నుండి వస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను హనుమాన్ జంక్షన్ రహదారిపై అరెస్ట్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు బాపులపాడు మండల సిఐటియు కార్యదర్శి నల్లి ఆంజనేయులు, రాజనాల సురేష్, వడ్డీ గిరి, పరం జ్యోతి మద్దతు తెలిపారు. సాయంత్రం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎలక్ట్రికల్, కార్పెంటర్ వర్కర్లు నిరసన తెలిపారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** చలో విజయవాడకు బస్సుల్లో తరలివెళ్తున్న అంగనవాడీకార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులను ఎస్‌ఐ పి.నాగకళ్యాణి వెంట్రప్రగడ చెక్‌పోస్ట్ వద్ద అరెస్టు చేశారు. సుమారు 14 మందిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఉయ్యూరు, పామర్రు, మొవ్వ, తోట్లవల్లూరు మండలాల అంగన్వాడి వర్కర్స్ మరియు మిడ్ డే మీల్స్ వర్కర్లను కంకిపాడులో 20 మందిని అరెస్టు చేసి కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విషయం తెలుసుకున్న కంకిపాడు సిఐటియు నాయకులు సిహెచ్ వెంకటరెడ్డి అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా స్టేషన్‌లోనే కూర్చున్నారు. కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌లోనే ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమలో డి రాజా రత్నమ్మ, ఉయ్యూరు సిఐటియు కార్యదర్శి సజ్జ బాలగంగాధర్, నాగద్రౌపతి, గుంటూరు జ్యోతి, నాగేశ్వరమ్మ, విజయలక్ష్మి, కనక రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ:** మొవ్వ మండల అంగన్వాడీ కార్యకర్తలను కూచిపూడి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకొని సొంత పూచీకత్తులపై విడుదల చేశారు. 16 సచివాలయాల పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల నుంచి తరలివెళ్లేందుకు సిద్ధమైన కార్యకర్తలను ఎక్కడికక్కడే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.






ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

అంగన్వాడీలపై నిర్బంధాన్ని ఖండించండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ

కనీస వేతనాలు రు.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ పింఛన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేకసార్లు ప్రభుత్వాన్ని, అధికారులను కోరినా పరిష్కారంకాని నేపథ్యంలో గత్యంతరంలేక సోమవారం విజయవాడలో శాంతియుతంగా ధర్నాకు పూనుకున్న అంగన్వాడీలపై నిర్బంధాన్ని ఖండించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం ఉదయం నుండే పలుచోట్ల అంగన్‌వాడీలను రైల్వేస్టేషన్‌లు, ఇతర చోట్ల ఎక్కడికక్కడ అటకాయించి 3 వేల మందిని అరెస్టులు చేయడం, విజయవాడకు రాకుండా జిల్లాల్లో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద అటకాయించి వేలాదిమందిని అరెస్టులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. శాంతియుతంగా ధర్నా చేసి తమ సమస్యలను ప్రభుత్వానికి చెప్పుకుందామని వచ్చిన కార్యకర్తలను ఈవిధంగా అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లో, కళ్యాణ్ మండపాల్లో ఉంచడం తగదని పేర్కొన్నారు. శాంతియుతంగా జరపాల్సిన ధర్నాను పోలీసులే అక్రమ అరెస్టులకు పాల్పడి గందరగోళ పరిస్థితి ఏర్పరచడంతో ధర్నా మరింత ఉధృతమైందని తెలిపారు. ఇద్దరు కార్యకర్తలు స్పృహ కోల్పోవడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. లేనిపక్షంలో అంగన్వాడీ కార్యకర్తలు తమ పోరాటాన్ని ఉధృతం చేయటం అనివార్యమని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు, రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, సి.హెచ్.బాబూరావు, రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్ శ్రీనివాసరావు, అంగన్వాడి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సి.హెచ్ సుప్రజ, నాయకులు ఏ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సిఐటియు ఖండన

అంగన్‌వాడీలపై పోలీసుల దమనకాండను సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరావు తీవ్రంగా ఖండించారు. వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం వారిపై దమనకాండకు పూనుకోవడం గర్హనీయమన్నారు.

వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నాకు సోమవారం తరలివచ్చిన వందలాదిమంది అంగన్వాడి టీచర్లు, ఆయాలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసి వన్‌టౌన్, భవానీపురం పోలీసుస్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రావు (చౌదరి), ఇ.వి.నారాయణ, కె.సూరిబాబు, ఎస్.సుబ్బారెడ్డి అంగన్వాడీలకు సంఘీభావం ప్రకటించి, మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ దమనకాండను ఖండించారు. అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, ఫేస్‌యాప్ తీసివేయాలని వారి న్యాయమైన కోర్కెల కోసం ఆందోళనకు వస్తే అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించడం సరికాదన్నారు. ముందస్తు అనుమతి కోరినా ధర్నాకు అనుమతి ఇవ్వకుండా బస్టాండ్, రైల్వేస్టేషన్ ఇలా కనిపించిన చోటల్లా వచ్చిన వారిని వచ్చినట్టు విచక్షణారహితంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్టయిన వారిలో హిందూపూర్ ప్రాజెక్ట్ లీడర్ నాయకులు జి.లావణ్య, అనకాపల్లి జిల్లా మహాలక్ష్మి, సత్యసాయి జిల్లా వి.శ్రీదేవి, కాకినాడ జిల్లా నూకరత్నం, కాకినాడ జిల్లా ఎ.రమణమ్మ. తిరుపతి జిల్లా సుగుణ, ప్రకాశం జల్లా స్వర్ణకుమారి, కర్నూలు జిల్లా రేణుకతో పాటు పలువురు అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు ఉన్నారు. సాయంత్రానికి వారిని విడిచిపెట్టారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద నుండి మహిళలను దౌర్జన్యంగా అరెస్టు చేసి కొంతమందిని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో నిరాహార దీక్షకు దిగారు. అంగన్‌వాడీలకు టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు చెన్నుబోయిన చిట్టిబాబు, రామినేని రాజా, చుట్టుకుదురు శ్రీనివాసరావు, కరిమికొండ శ్రీలక్ష్మి, మైల సైదులు, జనసేన నాయకులు చెరుకుమల్లి సురేష్ సంఘీభావం తెలిపారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని అంగన్‌వాడీలకు మద్దతుగా నిలిచారు. సిఐటియు నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్‌సిహెచ్ సుప్రజ దీక్షలో పాల్గొన్నారు.

నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి-వన్‌టౌన్: అంగన్‌వాడీల రాష్ట్రవ్యాప్త ధర్నా నేపథ్యంలో ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి, సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మిని టూటౌన్ పోలీసులు సోమవారం ఉదయమే ఆమె ఇంటికి వెళ్లి బయటకు రానీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీనిపై ఆదిలక్ష్మి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలన దుర్మార్గంగా ఉందన్నారు.



